చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# వేగవంతంగా... క్లైముల పరిష్కారం

**- జిల్లాలో 15.77 లక్షల ఓటర్లు - రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్**



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన కలెక్టర్

చిత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ మేరకు జిల్లాలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్లలో శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రోజు నాటికి 15,77,743 మంది ఓటర్లు వున్నారన్నారు. అలాగే ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా బోగస్, మృతి చెందిన వారి ఓటర్లను జాబితా నుండి తొలగించి పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నామన్నారు. ఈ విషయంపై రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 1,776 పోలింగ్ స్టేషన్ల పరిధిలో బిఎల్‌ఓలకు ఈ ప్రక్రియపై అవగాహన కార్యక్రమాలు జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బిఎల్‌ఎల ద్వారా పరిశీలించు కోవచ్చునన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పరదేశి, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి కల్లూరి బాలసుబ్రమణ్యం, కలెక్టరేట్ ఎఓ వాసుదేవన్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దారు పన్నీరు సెల్వం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా...

# అభివృద్ధి పనులు

**- జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి**



తనిఖీలు నిర్వహిస్తున్న జడ్పీ సీఇఒ శ్రీధర్‌రెడ్డి తదితరులు

బాలాయపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా విరివిగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు జడ్పీ సీఈఓ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎంపీటీసీ, జడ్పిటిసి, నిధుల వినియోగం వివరాలను ఎంపీడీవో నారాయణను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ సిబ్బందితో ముచ్చటించి, వారి విధులు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో నారాయణ, ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, ఏ.ఓ. డి.జె. వినీల్ కుమార్‌లు సీఈవో శ్రీధర్ రెడ్డిని శాలువాలతో, బొకేలతో సత్కరించారు. పలు వివరాలను ఎంపీడీవో నారాయణ, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నూతన మండల పరిషత్ కార్యాలయ భవన పనులు పూర్తయిన నేటికీ ప్రారంభోత్సవం కాలేదని ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి సీఈవో దృష్టికి తీసుకుని వచ్చారు. డి.ఈ, ఈ.ఈలు చంద్రశేఖర్, లక్ష్మినారాయణలు నిర్మాణం చేసిన పనులకు రికార్డులు చేయలేదని కాంట్రాక్టర్ కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ సీఈవో డి.ఈ, ఈ.ఈలతో చరవాణి ద్వారా మాట్లాడి రికార్డులు పూర్తి చేసి మార్చి లోపు భవనాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. నూతన మండల పరిషత్ భవనాన్ని అన్ని గదులను పరిశీలించి, నిర్మాణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. స్వర్ణ రథం, స్వచ్ఛత పై గ్రామాలలో అవగాహన పెంచాలని ఆదేశించారు. కుటుంబ సర్వేలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఏ.ఓ. డి.జె. వినీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి లీలావతి, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి అక్రమాలకు...

# చెక్



**- ఇకపై కూలీలకు ఎన్‌ఎంఎంఎస్ ఫేస్ అథంటికేషన్**
**- ఇప్పటికే 2.76 లక్షల కూలీలకు ఈకెవైసి పూర్తి**

చిత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ అజివిటిక మిషన్ రూరల్ (జాతీయ గ్రామీణ ఉపాధిహామీ) పథకంలో ఇకపై అక్రమాలకు పూర్తి స్థాయిలో చెక్ పడనుంది. ఈ పథకం కింద పనులు చేసే కూలీలు ఇకపై నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం(ఎన్‌ఎంఎంఎస్)లో ఫేస్ ఆథంటికేషన్ చేస్తేనే వారికి కూలీ డబ్బులు మంజూరు కానున్నాయి. జిల్లాలో ఈ నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ఫేస్ ఆథంటికేషన్ మార్చి 1వ తేదీ నుండి అమలులోకి రానుంది. అధికారంలో వున్న పార్టీ నాయకులకు జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కల్పతరువుగా మారింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలలో పనులు చేపట్టి పూర్తి చేయాల్సి వుండగా అత్యధిక ప్రాంతాల్లో అధికార పార్టీలకు చెందిన నాయకులు యంత్రాలతో పనులు చేపట్టి పూర్తి చేసి తమకు అనుకూలంగా వున్న వారిని కూలీలుగా నమోదు చేసి ప్రభుత్వ నిధులను స్వాహా చేశారు. ఈ క్రమంలో ఏడాదికి ఒకసారి నిర్వహించే ఉపాధి సామాజిక తనిఖీల్లో ఈ విషయాలు బహిర్గతం అయినప్పటికీ అప్పటికే నిధులను నాయకులు స్వాహా చేసి వుండటం, మస్టర్లలో నమోదు అయిన కూలీలు సైతం తాము పనులకు వెళ్ళినట్లు స్పష్టం చేస్తుండటంతో ఈ వ్యవహారంలో అక్రమాలు పెద్దగా వెలుగు చూసేవి కావు. జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు 3,29,523 మంది కూలీలు నమోదై వున్నారు. ఈ క్రమంలో రెండేళ్ళ క్రితం ఉపాధి పనులు చేసే కూలీలు తప్పనిసరిగా ఈకెవైసి చేయాల్సి వుంటుందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయడంతో జిల్లాలో ప్రస్తుతం 2,76,583 మంది ఉపాధి కూలీలు ఈకెవైసి ప్రక్రియను చేపట్టి పూర్తి చేశారు. అంటే సుమారు మరో 50 నుండి 60 వేల మంది కూలీలు ఇప్పటి వరకు ఈకెవైసి చేయలేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులకు హాజరయ్యే కూలీలకు ఎన్‌ఎంఎంఎస్ ఫేస్ ఆథంటికేషన్ చేయాలని స్పష్టం చేయడంతో జిల్లాలో సైతం మార్చి 1వ తేదీ నుండి ఈ విధానం అమలులోకి రానుంది. ఈ విధానం అమలులోకి వస్తే ఉపాధి పనులకు వెళ్ళే కూలీలు పనులు చేస్తున్న ప్రాంతం నుండి పనులకు హాజరైనట్లు ఫేస్ ఆథంటికేషన్ చేయాల్సి వుంటుంది. ఇలా చేస్తే కాని పనులకు హాజరైన కూలీలకు డబ్బులు మంజూరు అయ్యే అవకాశం వుండదు. ఉపాధి పనులకు సంబంధించి ఎన్ని నిబంధనలు తెచ్చినప్పటికీ అక్రమార్కులు తమ చేతివాటం చూపి ఈ పథకం ద్వారా భారీగా లబ్ధిపొందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం ప్రభుత్వం అమలులోకి తీసుకువస్తున్న ఎన్‌ఎంఎంఎస్ ఫేస్ ఆథంటికేషన్ ద్వారా అ క్రమాలకు చెక్ పడే అవకాశం వుంటుందా! లేదా! అనేది వేచి చూడాల్సి వుంది.

**రూ.94 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ పనులు పూర్తి : డ్వామా పిడి అవసాని రవికుమార్**

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చిత్తూరు జిల్లాలో 94 కోట్ల రూపాయల మెటీరియల్ కాంపొనెంట్ పనులు పూర్తి అయ్యాయని డ్వామా పిడి అవసాని రవికుమార్ పేర్కొన్నారు. డ్వామా పిడి అవసాని రవికుమార్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో వేజ్ కాంపొనెంట్ కింద 130 కోట్ల రూపాయలను కూలీలకు చెల్లించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మెటీరియల్ కాంపొనెంట్ కింద 25 కోట్ల రూపాయల పనులు చేపట్టి పూర్తి చేయాల్సి వుందన్నారు. మార్చి 15 నాటికి జిల్లాలో ఉపాధి పథకంలో చేపట్టిన అన్ని పనులు పూర్తి చేసి బిల్లులు అప్‌లోడ్ చేయాల్సి వుంటుందని, ఇలా చేసిన పనులకే సకాలంలో బిల్లులు మంజూరు అయ్యే అవకాశం వుంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ అజివిటిక మిషన్ రూరల్ పేరు మార్చడంతో ప్రస్తుతం అర్ధం చేసిన పనులు మళ్ళీ కొనసాగుతాయా! లేదా! అనే విషయంపై స్పష్టత లేదన్నారు. ఈ క్రమంలో మార్చి 15వ తేదీలోపు ప్రస్తుతం మంజూరైన పనులను పూర్తి చేసి బిల్లులు అప్‌లోడ్ చేయాల్సి వుంటుందని ఆయన స్పష్టం చేశారు.

# సమన్వయ లోపం...ట్రాఫిక్‌కు శాపం

**-దారి మళ్ళుతున్న ఆర్‌టిసి బస్సులు -పట్టించుకోని ప్రభుత్వ శాఖలు -నిత్యం సన్నిధివీధిలో ట్రాఫిక్ చిక్కులు**



సన్నిధివీధిలో ఆర్‌టిసి బస్సులతో సమస్య

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిత్యం ట్రాపిక్ సమస్య చోటు చేసుకుంటుంది. ముఖ్యంగా సన్నిధివీధిలో శని, ఆది, సోమవారాలు, పండగ రోజుల్లో అడుగుపెట్టడానికి వీల్లేకుండా ఉంటుంది. ఈ వీధుల్లో ఓ వైపు కార్లు, మరో వైపు ద్విచక్రవాహనాలు, ఇంకోక వైపు భక్తులు కాలినడకన వెళుతున్నారు. అలాంటి ప్రాంతంలో ఆర్‌టిసి బస్సులు విచ్చల విడిగా వెళుతుండటంతో భక్తులు, ప్రజలు నిత్యం సమస్యను ఎదుర్కొంటున్నారు. వారిని వారించటానికి ఒకే బోర్డు పెట్టడానికి దేవస్థానం, పోలీసులు, మున్సిపాలిటి, ఆర్‌టిసి అధికారులు చొరవ చూపటం లేదంటే శాఖల మధ్య సమన్వయం అర్థమౌతుంది. జయరామా రావు వీధిలో బేరివారి మండపం నుంచి వాహనాల ప్రవేశాన్ని కట్టడి చేయలేని దుస్థితిలో పోలీసుశాఖ ఉందంటే ఆశ్చర్యమే మరి. ఈ నేపధ్యంలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అసెంబ్లీలో శ్రీకాళహస్తి పట్టణానికి ట్రాఫిక్ పోలీసు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి, ప్రతిరోజూ సరాసరిగా 40వేల మంది వస్తున్నట్లు అసెంబ్లీ సాక్షిగా స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రకటించారు. అయితే ఇక్కడ ట్రాపిక్ నియంత్రణకు ఆయన అసెంబ్లీలో 'ట్రాఫిక్ పోలీసుస్టేషన్ కావాలని' కోరారు అభినందనీయమే. అయితే ఇక్కడ సన్నిధివీధిలో ట్రాపిక్ సమస్యకు కారణమైన ' ఈ మార్గంలో ఆర్‌టిసి బస్సుల ప్రవేశం నిషేధం' అనే ఒక బోర్డు ఏర్పాటు చేసి బిక్షాల గాలిగోపురం వద్ద ఒక కానిస్టేబుల్‌ను నియమించి ఎందుకు కంట్రోల్ చేయటం లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. ఆలయ ఆదాయాల గురించి గొప్పలు చెప్పుకుంటున్న అధికారులు, పాలకులు నిత్యం ప్రజలుభక్తులు ఎదుర్కొంటున్న సమస్యకు కారణం తెలియదా? అని జనం చర్చించుకుంటున్నారు. భక్తుల సదుపాయంగా రోడ్లను వెడల్పు చేసారు. కానీ ఈ రోడ్లు వెడుల్పు చేసింది. పార్కింగ్ స్థలం లేకుండా రోడ్డుపై ఇటు అటు కార్లు బారులుగా పార్కింగ్ చేసుకుంటున్నారు.

**ఆర్‌టిసి బస్సులను ఎందుకు కట్టడి చేయటం లేదు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలుపార్కింగ్‌కే సన్నిధివీధి చాలటం లేదు. అయితే నిబంధనలకు వ్యతిరేకంగా ఆర్‌టిసి బస్సులు ఈ మార్గంలో వెళుతున్నాయి. వాస్తవంగా ఆర్‌టిసి బస్సులు బిక్షాల గాలిగోపురం వద్ద నుంచి తేరువీధి, దేవస్థానం సమాచారకేంద్రం సర్కిల్ నుంచి రామసేతు వంతెన మీదుగా వెళ్ళాలి. కానీ ఆర్‌టిసి బస్సుల డ్రైవర్లు బిక్షాల గాలిగోపురం వద్ద నుంచి సన్నిధివీధి మీదుగా పొన్నాలమ్మగుడి వద్దకువెళ్ళటానికి సాహసిస్తున్నారు. ఈ మార్గంలో జలవినాయకుని ఆలయంకూడలి వద్ద ఎప్పుడూ రద్దీ ఉంటుంది. పక్కనే దేవస్థానం కార్ల పార్కింగ్ మలుపు. ఇక్కడ ఆర్‌టిసి బస్సులు తిరగలేక ట్రాపిక్‌కు అంతరాయంగా అవతరిస్తున్నారు. కానీ ఈ సమస్య అధికారులు, పాలకులకు తెలియనిది కాదు. కానీ ఎవరికివారే అన్నట్లు మారారు. దీనిని బట్టి చూస్తే అధికారుల మధ్య సమన్వయ లోపం అర్థమౌతుంది. చిన్నబోర్డు ఏర్పాటు చేసి క్రమబద్ధీకరిస్తే ఏ శాఖ బాధ్యతలు ఆ శాఖ తుచ తప్పక పాటిస్తే సమస్యకు ఉపశమనం ఉంటుంది.

# నిరసన వ్యక్తం చేయడానికి వస్తే...ఆంక్షలు విధిస్తారా!

**- కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల నిరసనకు టెంట్ వేయడాన్ని అడ్డుకున్న పోలీసులు**



కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

చిత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, సమస్యలు పరిష్కారించకపోవడంతో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేయడానికి వస్తే ఆంక్షలు విధిస్తారా! అంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఐటియుసి, సిఐటియు నాయకులు అధికారులను నిలదీశారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఎఐటియుసి, సిఐటియుసి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టెంట్ వేసి నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధమయ్యారు. అయితే కలెక్టరేట్ ఎదుట టెంట్ వేయడానికి పోలీసులు అనుమతించలేదు. ఈ పరిస్థితుల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు అలాగే షామియానాలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనను ఉద్దేశించి జిల్లా ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత సిఎం, మంత్రులు ప్రతిపక్షంలో వున్న సమయంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు కోసం మరోసారి రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ఐదు రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేసినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల పోరాటంను ఆపివేయడానికి ఎంత ప్రయత్నిస్తే పోరాటం అంత ఉధృతం అవుతుందన్నారు. గతంలో 42 రోజుల పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేసిన సమయంలో ప్రతిపక్షంలో వున్న ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తల వేతన పెంపు ప్రకటన చేయాలని లేకుంటే మార్చి 2వ తేదీ భారీ ఎత్తున విజయవాడలో అంగన్‌వాడీ కార్యకర్తలతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు గౌరవ అధ్యక్షులు గంగరాజు, జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కోదండయ్య, జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గుప్తా, ఎఐటియుసి నాయకులు విఆర్ జ్యోతి, జిల్లా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి ప్రేమ, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా కార్యదర్శి షకీలా, నాయకులు ప్రభావతి, అరుణ, రమాదేవి, లలిత, విజయ, పద్మ, సుజిని, ధనకోటి తదితరులు పాల్గొన్నారు.

# మినీ ఇండస్ట్రియల్ కారిడార్ కావాలి

**- ప్రత్యేక హ్యాండ్‌లూమ్ పార్క్ ఏర్పాటు చేయాలి - అసెంబ్లీలో ఎమ్మెల్యే కురుగొండ్ల విజ్ఞప్తి**



వెంకటగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: జిల్లాలో అత్యంత ప్రఖ్యాతి గాంచిన, చారిత్రాత్మక వారసత్వం కలిగిన వెంకటగిరి నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటోందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వారు పొరుగు రాష్ట్రాలైన చెన్నై, కర్నాటక తదితర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ వలసలను అరికట్టాలంటే వెంకటగిరిలో చిన్న తరహా పరిశ్రమలను స్థాపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ప్రోత్సాహంతో మినీ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటగిరి పట్టు చీరలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, నేత కార్మికులు దళారుల చేతిలో మోసపోతున్న పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. డిజైనింగ్ నుంచి ఫినిషింగ్ వరకు ఒకే చోట ఉత్పత్తి ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక హ్యాండ్‌లూమ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టు, జరీ వంటి ముడి సరుకులపై సబ్సిడీ పెంచి కార్మికులను ఆదుకోవాలని కోరారు. నైపుణ్యం కలిగిన కార్మికులు, ఉత్సాహవంతులైన యువతకు సరైన ప్రోత్సాహం కల్పిస్తే వెంకటగిరి మళ్లీ తన పాత వైభవాన్ని సంతరించుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హ్యాండ్ లూమ్ పార్క్ ఏర్పాటు చేసి, మార్కెటింగ్ వసతులు కల్పించాలని కోరారు.

## గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయండి: ఎమ్మెల్యే



తిరుపతి విద్య, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: నగరంలో 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కారణంగా పైపులైన్లలో ఎక్కువ భాగం పాడైపోయాయ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. శుక్రవారం ఉదయం అసెంబ్లీలో క్వశ్చన్ అవర్‌లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నూతన యూజిడి ఆవస్యకతపై మాట్లాడారు. ముప్పయ్ ఏళ్ళ కిందట ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రేనేజి వ్యవస్థ కారణంగా పలు చోట్ల పైపులు పగిలి పోవడంతో డ్రైనేజీ నీరు రోడ్లపై పొంగుతున్నదని ఆయన తెలిపారు. కావున అమృత్ 2.0 పథకం లేదా యూఐడిఎఫ్ కింద తిరుపతిలో నూతన అండర్ గ్రౌండ్ డ్రేనేజి వ్యవస్థను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. నగర విస్తీర్ణం భారీగా పెరిగినందున నగరంలో 151 కి.మీ కొత్త లైన్లు, 59 కి.మీ రీమోడలింగ్ తో కలిపి మొత్తం 210 కి.మీ నెట్‌వర్క్ ఏర్పాటుకు 248 కోట్లు, 42 వేల ఇళ్లకు కనెక్షన్ల కోసం 36 కోట్లు నిధులు అవసరమని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ స్పందిస్తూ కొత్త యూజిడి నిర్మాణ ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని పాత లైన్ల మార్పుకు దశల వారీగా మార్చిలో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు.

-సమగ్ర నేర సమీక్షలో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

ప్రజల విశ్వాసం నిలబెట్టుకునేలా...

# బాధ్యతాయుతంగా పనిచేయండి



తిరుపతి, పిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి జిల్లా ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు నిర్దేశం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం పోలీస్ అధికారుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. జిల్లా స్థాయి పోలీసు అధికారులతో సమగ్ర నేర సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నమోదైన వివిధ నేరాలపై సవివరంగా సమీక్షి ంచి, దర్యాప్తు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు చేపట్టి, సమయానికి చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, బాలలు, పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి విచారణలో అలసత్వానికి తావులేదని స్పష్టం చేశారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేకమైన నిఘాఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చే పిటిషన్లను వెంటనే పరిశీలించి, సంబంధిత అధికారుల స్థాయిలో బాధ్యత నిర్ధారించుకుని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచార సేకరణ, న్యాయపరమైన అంశాలపై అవగాహన, బందోబస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బందోబస్తు ఇతర ప్రత్యేక కార్యక్రమాల్లో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలని, స్టేషన్ స్థాయి అధికారుల మధ్య సమన్వయం మెరుగుపరచాలని, శిక్షణలో ఉన్న ఎస్ఐలు తమ విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా, ఓర్పుతో వ్యవహరించి, పోలీస్ శాఖపై విశ్వాసం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన తిరుమలలో వైకుంఠ ఏకాదశి, రథసప్తమి , శ్రీకాళహస్తి మహా శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులు ,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. భారీ భక్తజన సందోహం మధ్య సమన్వయంతో శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు రవి మనోహరచారి (శాంతిభద్రతలు), ఐ. రామకృష్ణ (తిరుమల), నాగభూషణరావు (నేర విభాగం), శ్రీనివాసులు, ఎస్‌బి డిఎస్పీ వెంకటనారాయణ ,జిల్లాలోని సబ్ డివిజన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, అధికారులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో రాత్రి గస్తీ...

**యర్రావారిపాలెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలలో భద్రతా భావన పెంపొందించేందుకు యర్రావారిపాలెం మండలంలోని యర్రావారిపాలెం గ్రామంలో రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ విశ్వనాథ్ లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచుతూ, ప్రజలు నిశ్చింతగా జీవించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. రాత్రి సమయంలో గ్రామంలోని ప్రధాన వీధులు, పల్లెలో గస్తీ నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతు న్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ గురించి ప్రజలకు వివరించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామంలో రాత్రి గస్తీ నిర్వహణతో పాటు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## విస్తృతంగా సేవా కార్యక్రమాలు

చిత్తూరుఅర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: సీని నటుడు అల్లు అర్జున్ అభిమాన సంఘం పేరిట చిత్తూరు జిల్లాలో సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు జిల్లా అల్లు అర్జున్ అభిమాన సంఘ అధ్యక్షులు కుట్టి రాయల్ పేర్కొన్నారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అల్లు అర్జున్ అభిమాన సంఘం అధ్యక్షులు కుట్టి రాయల్ మాట్లాడుతూ అల్లు అర్జున్ అభిమాన సంఘం తరపున సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ మేరకు ఆంధ్ర రాష్ట్ర అల్లు అర్జున్ అభిమాన సంఘ అధ్యక్షులు శివశంకర్ రావు తనను ఉమ్మడి చిత్తూరు జిల్లా అల్లు అర్జున్ అభిమాన సంఘ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారన్నారు. ఈ సమావేశంలో జిల్లా అల్లు అర్జున్ అభిమాన సంఘం ఉపాధ్యక్షులు పవన్‌కుమార్, నగర అధ్యక్షులు చంటి, పృధ్వీరాజ్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షల విధుల కేటాయింపులో...

**చిత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మార్చి 16 నుండి ప్రారంభం కానున్న టెన్త్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీల్లోని అసంబద్ధతలను తొలగించాలని కోరుతూ జిల్లా ఎస్టీయు సంఘ నాయకులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ ఎడి వెంకటేశ్వరరావును శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ఎడి వెంకటేశ్వరరావుతో ఎస్టీయు నాయకులు మాట్లాడుతూ గతంలో స్కూల్ అసిస్టెంట్లను డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లుగా, సీనియర్ హైస్కూల్ హెడ్మాస్టర్లకు చీఫ్‌లుగా నియమించేవారని, అయితే ప్రస్తుతం పాఠశాల విద్యాశాఖ నుండి నేరుగా కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కేటాయింపుల పేరిట కమీషనర్ కార్యాలయం నుండి నేరుగా విధులు కేటాయిస్తుండటంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నా యన్నారు. అలాగే ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న 30 కిమీ పరిధిలో టెన్త్ పరీక్షల విధులు కేటా యించాలని కోరారు. విద్యాశాఖ ఎడికి వినతిపత్రం సమర్పించిన ఎస్టీయు నాయకుల్లో మదన్‌మో హన్‌రెడ్డి, దేవరాజులురెడ్డి, లక్ష్మీపతి, సుబ్రమణ్యంపిళ్ళై, గుణశేఖర్, రంగనాథం తదితరులు వున్నారు.

## ఆర్థిక చైతన్యంతో సామాజిక భద్రత

**వెదురుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఆర్థిక చైతన్యంతో సామాజిక భద్రత సాధ్యమవుతుందని విడ్ ) ఆర్థిక అక్ష్యరాస్యత కౌన్సిలర్స్ పేర్కొన్నారు. ఆర్‌బి ఐ సౌజన్యంతో పుత్తూరు విడ్స్ ఆర్థిక అక్షరాస్యత కేంద్ర బృందం మండలంలోని తిరుమలయ్యపల్లె పం చాయితీ ప్రజలతో స్పెషల్ క్యాంపు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పచ్చికాపల్లం ఇండియన్ బ్యాంకు మేనేజర్ సుమన్ నాయుడు మాట్లాడుతూ కెవైసీ, ఆర్‌కెవైసీ, సికెవైసీ, ఇకెవైసీ నామిని ప్రతి ఒక్కరు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంకు మేనేజర్ జగదీష్, వెలుగు సిసి జయచంద్ర, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ బాలసుబ్రమణ్యంరాజు, బాబు, హేమాద్రి, బిసి గీత తదితరులుపాల్గొన్నారు.





## వైష్ణవీమాతకు పంచామృతాభిషేకం

**చౌడేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పుదిపట్ల స్వయంభు వైష్ణవీమాత ఆలయంలో అమ్మవారికి ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణీ ఆధ్వర్యంలో ఉద యాన్నే పంచామృతాభిషేకం, ప్రాంగణంలోని అభయాంజనేయస్వామి, నాగభైర వులకు విశేషాభిషేకాలు అలంకరణలు గావించారు.పలమనేరు మండలం ఏడూరు సుబ్బరత్నమ్మ, వెంకట్రమణారెడ్డిలు ఉభయదారులుగా వ్యవహరించా రు. ఆలయ నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి భక్తులకు తీర్థ ప్రసాదాలందించారు.

## పులికోనవంకలో క్షుద్రపూజల కలకలం



**చౌడేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** గ్రామానికి వెళ్ళే మార్గంలో పలు రకాల పుష్పాలు... రక్తంతో కూడిన నిమ్మకాయలు చుట్టూ ముగ్గులు ఇలాంటివి గ్రామస్తులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. గ్రామస్తుల కథనం మేరకు... మండలంలోని ఆమినిగుంట పంచాయతీ యానాదులు నివసించే పులికోనవంకలో ఈ పరిస్థితి నెలకొని వుంది. చౌడేపల్లి-తిరుపతి ప్రధాన రహదారి శింగిరిగుంటకు సమీపంలో పులికోనవంక వెళ్ళే మార్గంలో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేస్తున్నారని గ్రామస్తులంటున్నారు. ఊరి ముందరే కాకుండా ఆవలి వైపుసైతం రెండు చోట్లా పూజలు చేస్తున్నారని వాపోయారు.

## శివయ్య ఆలయంలో సేవా టిక్కెట్ల విక్రయాలు : రమణ

**చౌడేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** స్థానిక శ్రీ మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో దేవాదాయధర్మాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు సేవా టిక్కెట్లను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని పుంగనూరు గ్రూప్ టెంపుల్స్ ఇఓ రమణ కోరారు. భక్తులు అందుకు అనుగుణంగా దేవాదాయధర్మాదాయశాఖ అధికారులచే రసీదు పొందాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9490258937నంబరును సంప్రదించాలన్నారు.

# రైల్వే కోడూరు డివిజన్

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి



**పెనగలూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనమలూరు మండలం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పెనగలూరు మండలం చక్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల సైన్స్ సంబంధించిన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో నేర్చుకున్న శాస్త్రీయ విషయాలను నిత్య జీవితంలో అన్వయించుకొని మెరుగైన శాస్త్రీయ సమాజం కొరకు పాటుపడాలని సూచించారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం ప్రతిఏటా పాఠశాలలో ఉపాధ్యాయుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తు విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచి పెంపొందే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం, సైన్స్ ముగ్గులు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు అన్వర్ బాష, శ్రీవాణి, హరి ప్రసాద్, క్రిష్ణ కుమారి, ప్రమీల, పరిమళ, షబాన,ప్రసాద్ రావు,సుదర్శన్, మహేంద్ర, శివ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన హంగులతో డ్రైనేజీ,సిసి రోడ్లు



**రైల్వేకోడూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** రైల్వే కోడూరు పట్టణంలోని కొత్త కోడూరు కు నూతన హంగులతో 50 లక్షల వ్య యంతో డ్రైనేజీ మరియు సిసి రోడ్లకు భూ మి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రూపనంద రెడ్డి మాట్లా డుతూ రైల్వే కోడూరు పట్టణంలోని కొత్త కోడూరు నందు ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ మరియు సిసి రోడ్లు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న సందర్భంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐదు మండలాలలో అవసరం ఉన్న ప్రతి గ్రామానికి సిసి రోడ్లను నిర్మిస్తున్నామని ముఖ్యంగా అసౌకర్యంగా ఉన్న ప్రాంతాలలో డ్రైనేజీ ని కూడా సిద్ధం చేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అంటే అభివృద్ధికి నాంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దిశగా అడుగులు వేస్తున్నారని అందుకు నిదర్శనమే అభివృద్ధికి మారుపేరుగా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వై జె ప్రకాష్, మంగంపేట నాయకులు తల్లెం రమణారెడ్డి, గడికోట సుబ్బరాయుడు, మాజీ సర్పంచ్ సురపరాజు సుబ్బరాజు, భుజంగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ఉంగరాల సురేంద్ర కుమార్, పటాన్ మోలా, పుష్పలత, జాకీర్, పోకలమని, వాకచర్ల సుబ్బారావు, ముని పెంచల్ రెడ్డి, సిద్ధిరామిరెడ్డి,అకేపాటి సుకుమార్ రెడ్డి, తిప్పన రాజశేఖర్, పసుపులేటి జై చంద్ర తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## వసతి గృహాలను పరిశీలించిన ఇఇ

**బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** స్వచ్ఛభారత్ నిధులతో బైరెడ్డిపల్లి బాలుర వసతి గృహాల్లో చేపడుతున్న కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కు ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలమనేరు డివిజనల్ ఇంజనీర్ గురు రాజారెడ్డి, తిని అజయ్ శ్రీ చరణ్, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ సురేష్ బాబు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం



**రామకుప్పం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్దతాండ పంచాయతీ పరిధిలోని బండ కొత్తూరు తాండలో గ్రామ దేవత గుడి స్థలాన్ని పరిశీలించి, చలిమిచేను తండాలో త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేత మునస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద్ రెడ్డి కార్యదర్శి కామరాజు నాయక్, జిల్లా నేత కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్లు రామ్మూర్తి, మహమ్మద్ రఫీ, జెయి, కన్నన్, బాలరాజు, భాస్కర్, రాజారాం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయండి

**రామకుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచించారు. శుక్రవారం వీర్నమలలో కెఎస్ఎస్ సర్వేను పరిశీలించారు. పెన్షన్లు, ఇంటి గృహాల మంజూరు, గ్యాస్ కనెక్షన్, తల్లికి వందనం తదితర వాటిపై నమోదు చేసుకొని పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మునస్వామి, వెంకటరమణ, ఆనందరెడ్డి, కామరాజు నాయక్, రామ్మూర్తి, కృష్ణా నాయక్,మహమ్మద్ రఫీ, కన్నన్ ,జెయి, బాలరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో ఆకతాయిలు గుర్తింపు



**రామకుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండలం లో అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడుతున్న ఆకతాయిలను ఎస్ఐ వెంకట మోహన్, సిబ్బందితో కలిసి డ్రోన్ కెమెరాలతో గుర్తించారు. శుక్రవారం మండల శివార్లలో ఐదు మంది బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తుండగా డ్రోన్ కెమెరాల సహాయంతో వారిని పట్టుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## విద్యార్థులకు క్రీడలు చాలా అవసరం



పూతలపట్టు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: విద్యార్థి దశలో క్రీడలుకు చాలా అవసరం ప్రధానోపాధ్యా యుడు సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనలుతో గ్రామీణ ప్రాంతాలు పాఠశాలలో సైతం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణిస్తుందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలవరం నందు నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ డే ప్రారంభ ఉత్సవంలో ముఖ్య అతిధులు సిఐ గోపి, మండ ల విద్యాశాఖ అధికారులు మధుసూదన్‌రెడ్డి, వాసుదేవరావు పాల్గొన్నారు. స్థానిక ఎంపీటీసీ కృష్ణవేణి శారీరక దారుడ్యానికి క్రీడలు అవసరమన్నారు పంటపల్లి సర్పంచ్ సురేంద్ర మాట్లాడుతూ శారీరక మానసిక ఆరోగ్యాలు క్రీడల ద్వారా సాధ్యమన్నారు. సిఐ గోపి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుమార్ స్వామి, నాయుడు జై చంద్రనాయుడు, భాస్కర్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ కుమార్, ఎస్ఎంసి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి



**రొంపిచెర్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండలంలోని బండకిందపల్లి గ్రామ రైతు సేవా కేంద్రం నందు జరిగిన ఫార్మర్స్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి మురళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు 51072 రైతులు ఇంకా నమోదు చేసుకోలేదని తెలిపారు. ఈ రెండు రోజులు స్పెషల్ డ్రైవ్ క్రింద ఏపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా క్రింద స్టాఫ్‌కి ఆదేశించారు. ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన రైతులు మాత్రమే భవిష్యత్తులో ప్రధానమంత్రి కిసాన్, అన్నదాత సుఖీభవ ఆర్థిక ప్రయోజనం, ఎరువులు ఇతర ప్రభుత్వ పథకాలను పొందగలరు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి రైతు తమ పంటను ఈ నమోదు చేసుకోవలసినదిగా ఆయన సూచించారు. పంట రుణాలు, పంట నష్టం రైతులు పొందాలంటే ఈ పంట నమోదును ప్రామాణికంగా తీసుకుంటారని కావున ప్రతి ఒక్కరూ ఈ పంటను నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం ఎరువుల వాడకం పై ఏసమయంలో ఎంత మోతాదులో వాడాలో రైతులకు తెలియపరిచారు. పుంగనూరు ఏడిఏ శివకుమార్, మండల ఏవో శ్రావణి, డిఏఓ కార్యాలయఏవో శ్రీకాంత్ రెడ్డి, ఏఈఓ ఖాదరవల్లి, విహెచ్ఏ తిరుమల, ఎంపీఈవో హేమ పాల్గొన్నారు.

## మోహిని అలంకారంలో శ్రీ వెంకటేశ్వర స్వామి

**పులిచెర్ల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** మండలంలోని మంగళంపేట శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండుగ జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారు మోహిని అలంకారం, రాత్రి గజ వాహనంపై పురవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషాద్రిచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## నిధుల గోల్‌మాల్‌లో...న్యాయం చేయండి



**చౌడేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పోస్టాఫీసులో జరిగిన నిధుల గోల్‌మాల్‌లో తనను ఇరికిస్తున్నారనీ, ఆపై దాడి చేస్తున్నారని బ్రాంచి పోస్ట్‌మాస్టర్ ధనలక్ష్మీ తెలిపింది. ఈమేరకు ఆమె స్థానికంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. తాను సదుం మండలం చెరకువారిపల్లిలో గత 4యేళ్ళుగా బిపిఎంగా పనిచేస్తున్నాననీ, గత 8నెలల క్రితం సాధారణ చెకింగ్ కోసం వచ్చే ఎంఓ అధికారి తన వద్ద నుంచి అధిక నగదు ఉందని రూ. 8.26లక్షలను సీజ్‌చేసి తీసుకెళ్ళాడనీ, జిల్లా అధికారికి నివేదిస్తానని నమ్మపలికి తర్వాత మాట మార్చాడని ఆమె తెలిపింది. రోజులు గడుస్తున్నా నగదుకు రసీదు ఇవ్వాలని నిలదీశాననీ, అయితే తనకు డబ్బులు ఇవ్వలేదని ప్రస్తుతం అధికారి బొకాయిస్తున్నాడని వాపోయింది. చేసేది లేక అమరావతిలోని డిసిఎం పవన్‌కళ్యాణ్ కార్యాలయాన్ని సంప్రదించి న్యాయం కోరాననీ, వారు చరవాణి ద్వారా పోలీసులకు సమాచారమందించి, కేసు నమోదు చేయాలని తెలిపడంతో తాను పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపింది.

## క్రీడల పట్ల విద్యార్థులు శ్రద్ధ





**పెనుమూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని శ్రీవిద్య పాఠశాల కరెస్పాండెంట్ జయచంద్రారెడ్డి సూచించారు. శ్రీవిద్య పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యకు ఇచ్చే తరహాలోనే క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రతి రోజు క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారికి విశేష పూజలు.

**చిట్వేలి,ఫిబ్రవరి 27ప్రభాతవార్త:**



స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవారికి అర్చకులు మృత్యుంజయ విశేష అలంకారాలు, అభిషేకాలు చేపట్టారు. పట్టు వస్త్రాలతో, పరిమళభరిత పుష్పాలతో కొంగు బంగారిణి శ్రీ భద్రకాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలచే సామూహిక కుంకు మార్చన చేపట్టి, ధూపదీప నైవేద్యాలను సమ ర్పించారు. హైదరాబాద్ వాస్తవ్యులు నాగరాజు ధర్మపత్ని సుజాత కుటుంబ సభ్యులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## కుప్పం ఆర్డీఒగా విజయలక్ష్మి బాధ్యతలు



***కుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*** కుప్పం రెవెన్యూ డివిజనల్ అధికారిగా విజయలక్ష్మి శు క్రవారం బాధ్య తలు చేపట్టారు. కుప్పం ఆర్డీఒగా చిత్తూరు కలెక్టరేట్ లో డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ లక్ష్మిని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ నియమించారు. దీంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నూతన ఆర్డీఒను తహశీల్దార్లు చిట్టిబాబు, ప్రకాష్ బాబు, డిటిలు, ఆర్ఐలు మర్యాదపూర్వకంగా కలిశారు.

## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు కీలకం:కమీషనర్





**కుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకమని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ఇంట ర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు తడిచెత్త, పొడి, హానికర చెత్తలపై అవగాహన కార్యక్రమంను చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలనుంచి వచ్చే చెత్తను మూడు వర్గాలుగా విభజించి సేకరిస్తున్నట్లు తెలిపారు. పొడిచెత్తను రీసైక్లింగ్ యూనిట్‌కు తరలించడం జరుగుతుందన్నారు. కుప్పం మున్సిపాలిటీని శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఎస్వీ గ్రూప్స్ ఛైర్మన్ బిఎం దయానిధి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కరించాలి



**కుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రామాల్లో ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం నేతలపై ఉందని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శుక్రవారం మిట్టపల్లిలో జరిగిన కుటుంబ సాధికార సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి వారికి ఏయే పథకాల్లో లబ్ది కలుగుతోందో అడిగి తెలుసుకోవాలన్నారు. అర్హులు ఉంటే వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. కెఎస్ఎస్‌లకు కేటాయించిన బాధ్యతను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కుప్పంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కృష్ణాజలాలతో రైతులకు కలుగుతున్న లబ్దిని వివరించాలన్నారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర, క్లస్టర్ హైదర్ వలీ, మాజీ ఎంపిపి వెంకటేష్,కార్పోరేషన్ డైరెక్టర్ మణి, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు, నేతలు లీలా వెంకటేష్, చలపతి, విభూషణ్, మంజు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వాలు పండగలా చేపట్టాలి



**కుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** జనసేన పార్టీ సభ్యత్వ నమోదును పండగ వాతావరణంలో చేప ట్టాలని చిత్తూరు జిల్లా కన్వీనర్ వేగుళ్ల లీలా కృష్ణ సూచించారు. శుక్రవారం స్థానిక జనసేన కార్యాల యంలో ఆయన ముఖ్యనేతలతో సమీక్షించారు. ప్రతి వాడ, ప్రతిగ్రామం, ప్రతి ఇంటికి జనసేన ఆలోచనలు తీసుకెళ్లాలన్నారు. సభ్యత్వ నమోదులో సాంకేతిక సమస్యల పరిష్కారంకు ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో కోఆర్డినేటర్ నరేష్, మండల అధ్యక్షులు అమీర్, కిషోర్, హరీష్, బాలు, నేతలు పవన్ మహేష్, నవనీత, పలువురు నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**కుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం సూచించారు. మండలంలోని చందం జడ్పీహై స్కూల్ వారి ష్కోత్సవంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారన్నారు. అనంతరం విద్యలో ప్రతిభ చూపి న వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమారస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

**శాంతిపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండలంలోని తులసినాయనపల్లి వద్ద గల ఎపి మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లత తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రవేశ రుసుం రూ 125లు, బిసి, ఒసి విద్యార్థులకు రూ 150లు చెల్లించాల్సి ఉంటుం దన్నారు.మార్చి31వతేదిలోగాఆన్‌లైన్‌లోదరఖాస్తుచేసుకోవాలన్నారు. వివరాలకు 8121848347 నెంబరును సంప్రదించాలని కోరారు.

***ఇక నాలుగు రోజులే గడువు* , పులిచెర్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పులిచెర్ల మండలం పులిచెర్ల మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఇక నాలుగు రోజులే గడువు ఉందని అర్హులైన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాధారాణి ఒక ప్రకటనలో కోరారు. పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి 6, 7 ,8 తరగతుల బ్యాక్ లాక్ పోస్టుల ప్రవేశాలకు మార్చి 4వ తేదీ చివరి రోజు అని తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12వ తేదీ 6, 7, 8 తరగతి బ్యాక్ లాగ్ ఏప్రిల్ 19వ తేదీ ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు పులిచెర్ల పాఠశాలలో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు.

## అల్లు అర్జున్ అభిమాన సంఘ అధ్యక్షుడిగా కుట్టిరాయల్



**చిత్తూరురూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** సినీ హీరో అల్లు అర్జున్ అభిమానసంఘ ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షుడిగా కుట్టిరాయల్(చేతన్)ను నియమిస్తూ ఆంధ్ర రాష్ట్ర అల్లుఅర్జున్ అభిమాన సంఘ అధ్యక్షుడు శివశం కరరావు నియామక పత్రం విడుదల చేసారు. ఈ సమా వేశంలో ఉపాధ్యక్షులు పవన్‌కుమార్, నగర అధ్యక్షుడు చంటి,పద్వీరాజ్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి ముఖ్యం



**పలమనేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కూడా ఎంతో ముఖ్యమని పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వెంకటేశు అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో ఎస్‌కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనంతపురం వారి సహకారం తో (పిఎం-ఉషా) ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అవగాహ న ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ నేటి సమాజంలో కీలకపాత్ర పోషిస్తోందని విద్యార్థులు దీనిపై శ్రద్ధ చూపాలని కోరారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన పలమనేరు, చౌడేపల్లె సిఐలు మోహన్‌రెడ్డి, సాయిప్రసాద్ మాట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.వైస్‌ప్రిన్సిపాల్‌కె.నందీశ్వరయ్య,షేక్ బెన్‌జీర్, డా.ఇ.వాసు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలాజీకి కొలకలూరి భగీరథి పురస్కారం



***పలమనేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:*** పెద్దపంజాణి ఎంపిడిఓ, ప్రముఖ కవి.రచయిత, విమర్శకుడు పలమ నేరు బాలాజీకి కొలకలూరి భగీరథి పురస్కారం లభిం చింది. ఏకలవ్య కాలనీ ఎరుకల జీవన గాథలు అనే కథా సంపుటికి ఈ పురస్కారం అందుకున్నారు. గురువారం రాత్రి హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదొండ నిత్యానందరావు, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కొలకలూరి ఇనాక్, కుప్పం ద్రవి యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి మధుజ్యోతి చేతుల మీదుగా ఈ పురస్కారం ప్రధానం చేశారు. అలాగే కొలకలూరి భాగీరథీ కథానిక పురస్కారానికి శ్రీమతి స్వర్ణ కిలారీ, శ్రీమతి కొలకలూరి విశ్రాంతమ్మ నవాలా పురస్కారానికి బి.నాగశేషు, కొలకలూరి రామయ్య, విమర్శనా పురస్కారాన్ని కెంగార మోహన్, ఎంవి రామిరెడ్డి అందుకు న్నారు. ఎరుకల జీవన విధానం కళ్ళకు కట్టినట్లు తన కథల్లో పలమనేరు బాలాజీ చిత్రీకరించారని పలువురు కొనియాడారు.

## వార్తకు స్పందన



**పూతలపట్టు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పూతలపట్టు మండ లం పి. కొత్తకోట సమీపంలో చౌటపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి శ్రీపురం కాలనీ నందు సర్వీస్ రోడ్డు గతుకులు గుంతల మ యంగా మారడంతో ప్రభాతవార్త దీనిపై స్పందించి వెలుగులోకి తీసుకొని రావడంతో నేషనల్ హైవే అథారిటీ కథనం వెలుగులోకి రావడంతో దీనిపై చురుగ్గా కదలి గతుకు లను గుంతలను తారుతో నింపి గతుకులను పూడ్చివేశారు.

## ఇళ్ళ వద్దకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు

ఏర్పేడు,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వివిధ కారణాలతో బాధితులుగా మారిన వారికి శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి చొరవ తీసుకొని బాధితులకు అండగా నిలబడి ముఖ్యమంత్రిని ఒప్పించి సహాయ నిధి చెక్కులను తీసుకొచ్చారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఏ నాయకుడూ ఇలా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయం అందించలేదన్నారు. ఏర్పేడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మందికి రూ.15,75,390ల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్ విండో చైర్మెన్‌మహేష్‌రెడ్డి, సూరి నాయుడు, నాగరాజు నాయుడు, చంద్రశేఖర్‌నాయుడు, రాఘవేంద్ర, కేతినేని సుబ్రమణ్యం, గాలి కృష్ణవేణి రాచేటి సుబ్రమణ్యం గుణయాదవ్, కె.కె రమణ, నారాయణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఆజాద్ సేవలు మరువలేనివి



**తొట్టంబేడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు గొప్ప ధైర్యవంతుడు చంద్రశేఖర్ ఆజాద్ అని జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయనకు నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా బ్రతకాలి అనే నినాదంతో అందరిని చైతన్యపరిచి మన భారతదేశ స్వాతంత్రం కోసం కేవలం 25 సంవత్సరాలకే ప్రాణదానం చేసి అందరిలోనూ ధైర్యాన్ని నింపిన చంద్రశేఖర్ ఆజాద్‌ది ఒక గొప్ప చరిత్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, షేక్. ఆరిఫ్, తేజ, గంధం శీను, లక్ష్మణ్, కల్లిపూడి వెంకటేష్, ప్రదీప్ కుమార్, మహేష్, నవీన్, నాదెండ్ల రాజేష్, భాను, రాజా తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నేత కొత్తపాటికి సన్మాన కార్యక్రమం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తిలోని కొత్తపాటి శ్రీనివాసులురెడ్డిని శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యుడు బియ్య పు మధుసూధనరెడ్డి సారధ్యంలో సన్మాన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. శ్రీనివాసులురెడ్డిని వైకాపా రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం సహాయ కార్యదర్శిగా శ్రీనివాసులురెడ్డిని నియమించారు. నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవటానికి మాజీ శాసనసభ్యుడు పార్టీ పదవులను అందిస్తూ కాపాడుకుంటున్నారు. ఈ నేపధ్యంలో పార్టీకి ఎంతో నమ్మకంగా ఉన్న కొత్తపాటి శ్రీనివాసులురెడ్డికి రాష్ట్ర స్థాయి పదవిని అందించారు. ఈ సందర్భంగా మధుసూధనరెడ్డి ఆయన్ను దుశ్శాలువతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, పార్లమెంటు పరిశీలకులు ఓడూరు గిరిధర్‌రెడ్డి, సూర్యప్రకాష్‌లు శ్రీనివాసులు రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో వైకాపాకు చెందిన షేక్ సిరాజ్‌బాషా, ఉత్తరాజి శరవణ కుమార్, సురేష్, తీగల చిన్న, మాతయ్య, మున్నారాయల్, బుల్లెట్‌శ్యామ్, పఠాన్ పరీద్‌ఖాన్ శివకుమార్, యాదవ్, చందర్‌రాజు, పెరుమాళ్ చౌదరి కామివెంకటేశ్వర్లు, గఫూర్, దూదాకుల సంఘం అధ్యక్షుడు బాబు, జులేషా, గుణ, జికె రెడ్డి, కుమార్, సునీత సింగ్, హిమబిందు, సుధాకర్‌రెడ్డి, పురుషోత్తంగౌడ్, యోగ, జయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాహన డీలర్లతో సమావేశం

తిరుపతిరవాణ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



స్థానిక ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో రవాణా, రవాణేతర వాహన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన తాత్కాలిక ,శాశ్వత రిజిస్ట్రేషన్ సంబంధిత ఫీజులను అధికంగా వసూలు చేస్తున్నారని వస్తున్నా పలు ఫిర్యాదులపై తక్షణమే స్పందించి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ తాత్కాలిక, శాశ్వత రిజిస్ట్రేషన్ సంబంధిత ఫీజుల పట్టి ప్రతి డీలరు వారి ప్రాంగణాల్లో ప్రదర్శించవలసిందిగా తెలియజేశారు. ముఖ్యంగా ఆటో రిక్షా సంబంధిత డీలర్లు వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే వాహనానికి సంబంధిత పర్మిట్ కాల వ్యవధి ఐదు సంవత్సరాలు ఉంటుందన్నారు. పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ నైపుణ్యం గల సిబ్బందిని నియమించుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పొరపాట్లు జరక్కుండా చూసుకోవాలని తెలిపారు. మోటార్ వాహనాలు తనిఖీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహన చాసిస్ నంబర్ ఫోటోలను, వాహన కొనుగోలుదారితో ఉన్న ఫోటోలను తగు రీతిలో వెబ్సైట్లో పొందుపరచాలని తెలియజేశారు. పరిపాలన అధికారి విజయకుమార్ మాట్లాడుతూ డీలర్ ఆథ రైజేషన్ లేకుండా వాహనాలకి టెంపరరీ రిజిస్ట్రేషన్ ఇవ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌విఐ,ఎటిఐ కె ఏ, ఎంఏ జె, స్వర్ణ లత, పరిపాలన అధికారి విజయ ప్రశాంతి, జిల్లాలోని డీలర్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి

విజయపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



విజయపురం మండలం ఇళ్ళత్తూరు గ్రామంలో వైసీపీ కార్యదర్శి నేతాజీ సింధుల వివాహ వేడుకలకు మాజీ మంత్రి రోజా హాజరై నూతన వధూవరులకు అచ్చింతలు వేసి ఆశీర్వదించారు. ఆమెతో పాటు వైసీపీ నాయకులు శివరాజు, గుణశేఖర్‌రెడ్డి, గోపిరాజు, నారపరాజు, సుబ్రహ్మణ్యం, రమేష్, సుబ్బు యాదవ్, హరి, నాగేంద్ర, దేవా తదితరులు ఉన్నారు.

## విబిజీరాంజీ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

-రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి



**తవణంపల్లె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** వికసిత్ భారత్ జీరాంజీ పథకంను ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బిజెపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని బిజెపీ నాయకులతో కలసి పర్యటించి దిగువమాఘం గ్రామంలో వికసిత్ భారత్ జీరాంజీ పథకం ద్వారా జరుగుతున్న గ్రామీణ ఉపాధి పథకం పనులను పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామంలో ఉపాధి కూలీలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో బిజెపీ జిల్లా అధ్యక్షుడు ఎస్.జగదీశ్వరనాయుడు, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు సుజిత్‌రెడ్డి, ఉపాధి ఏపీఓ బాల, ఇంజనీరింగ్ అధికారి రమ్య, కిసాన్‌మోర్చా నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటివ్ నెట్‌వర్క్ ఫార్మకాలజీతో అవగాహన ఒప్పందం

యూనివర్సిటీ(తిరుపతి),పిబ్రవరి 27ప్రభాతవార్త:




ఇంటిగ్రేటివ్ నెట్‌వర్క్ ఫార్మకాలజీ ఆఫ్ హోమియోపతి మెడిసిన్స్ ఫర్ ది ట్రీట్‌మెంట్ ఆఫ్ క్రానిక్ డిసీజెస్" సహకార పరిశోధన ప్రాజెక్ట్ పద్మావతి మహిళ వర్సిటీలో ప్రారంభం కానుంది. ఇందుకు సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మధ్య శుక్రవారం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం కార్యక్రమంలోమహిళ వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఆర్. ఉష ప్రాతినిధ్యం వహించారు.

## మహిళా విశ్వవిద్యాలయంలో...జాతీయ సైన్స్ దినోత్సవం

యూనివర్సిటీ(తిరుపతి),పిబ్రవరి 27ప్రభాతవార్త:



తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో సైన్స్‌దినోత్సవం వేడుకలు జరిగాయి. స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపకులపతి ప్రొఫెసర్ వెన్నం ఉమా సైన్స్ ప్రదర్శన' ను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భౌతికశాస్త్రం,రసాయన. కంప్యూటర్ సైన్స్, జీవశాస్త్రం, అప్లైడ్ మైక్రో బయాలజీ వంటి విభాగాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. కన్వీనర్, జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ,సైన్స్ డీన్ ప్రొఫెసర్.టి.సుధ, పిఆర్ఓ డాక్టర్ రజని పాల్గొన్నారు.

## శ్రీ ఉగ్రప్రత్యంగిరా కాళి పీఠంలో కాలభైరవ హోమం

చంద్రగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



తొండవాడ పంచాయతీ, చంద్రగిరి మార్గంలోని శ్రీ ఉగ్రప్రత్యంగిరా పీఠంలో శుక్రవారం పీఠాధిపతి సూరి స్వామి కాలభైరవ హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ ఉగ్రప్రత్యంగిరా పీఠం 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, విశేష హోమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉదయం అభిషేకం, ప్రత్యంగిరా హోమము, కాలభైరవ హోమము, దశమహా విద్య హోమము మంత్ర పుష్పము, నైవేద్యము, హారతి, తీర్ధప్రసాద వినియోగం గావించారు.

## ఐతేపల్లి - ఏ.రంగంపేట రోడ్డు విస్తరణ

రోడ్డు నిర్మాణ పనులతో ప్రజల హర్షం



**చంద్రగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఐతేపల్లి నుండి ఏ.రంగంపేటను కలిపే రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలనలో రోడ్డు విస్తరణకు రైతుల నుండి భూమిని సేకరించారు. ఈ క్రమంలో ఎంఎల్ఏ పులివర్తి నాని రోడ్డు నిర్మాణ పనులకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి ప్రతిపాధనలు అందజేశారు. ఇప్పటి వరకు సింగిల్ రోడ్డు కావడంతో ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు విస్తరణ పనులతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామానికి దూరంగా మురుగునీటిని తరలించండి

-ఎంపిడిఓకు తొండవాడ గ్రామస్థుల వినతి



**చంద్రగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** చంద్రగిరి నుండి వచ్చే మురుగు నీటితో తొండవాడ గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్థులు శుక్రవారం ఈ మేరకు ఎంపిడిఓ అమర్‌నాధ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. చంద్రగిరి ప్రజలు నిత్యం వినియోగిస్తున్న మురుగునీటిని ఉత్తరం, దక్షిణం దిక్కులలో వేర్వేరుగా స్వర్ణముఖీనదిలో కలిసే విధంగా పైప్‌లైన్లు నిర్మించారు. ఈ సందర్భంగా టిడిపి గ్రామకమిటీ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్ళుగా చంద్రగిరి మురుగునీరు స్వర్ణముఖీ నదిలో కలపడం ద్వారా ముక్కోటి వద్ద భక్తులు దుర్గంధ భరిత మురుగునీటిలోనే స్నానమాచరించాల్సిన దుస్థితి ఏర్పడినట్లు వాపోయారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులికంటి మోహన్ రెడ్డి, జగన్మోహన్ నాయుడు, జనసేన నాయకుడు తపసి మురళిరెడ్డి, గ్రామస్థులు రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## బీఈడీ పరీక్ష ఫలితాలు విడుదల

తిరుపతి విద్య, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

ఎస్వీయూ పరిధిలో గత ఏడాది డిసెంబర్లో జరిగిన బీఈడీ థర్డ్ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను శుక్రవారం విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాల కోసం విద్యార్థులు వర్సిటీ అధికారిక వెబ్సైట్ను సంప్రదించాలని సూచించారు. అలాగే రీవ్యాలేషన్ కోసం ధరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు వచ్చేనెల 11వ తేదీలోపు అప్లై చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## మానవత్వం చాటిన పాలిటెక్నిక్ విద్యార్థులు

తిరుపతి విద్య,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



చిన్నారి పునర్విక ప్రాణాల కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది అండగా నిలవడాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల జూనియర్ విద్యార్థులు రూ.లక్ష సేకరించి మానవత్వాన్ని చాటుకున్నారు. గత వారం నుంచి కళాశాలలో, తిరుపతి నగరంలోని పలు ప్రాంతాలలో తిరిగుతూ విరాళాలు సేకరించారు. అనంతరం కర్నూల్లోని పునర్వికుటుంబాన్ని కలిసి తొందరగా కోలుకోవాలని ధైర్యం చెబుతూ వసూలు చేసిన నగదును ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందజేశారు.

## హిస్టరీ,బోటనీ పరీక్షలకు 79 మంది గైర్హాజరు

తిరుపతి విద్య,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో భాగంగా శుక్రవారం జరిగిన మొదటి సంవత్సరం హిస్టరీ, బోటనీ పేపర్1 (బ్యాక్లాగ్) పరీక్షలకు 79 మంది గైర్హాజరైనట్లు ఆర్ ఐఓ జి రాజశేఖరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే శనివారం సెంకడ్ ఇయర్ విద్యార్థులకు బోటనీ పేపర్2, హిస్టరీ పేపర్2 పరీక్షలు జరుగుతాయని తెలిపారు.



## ఏపీ ఆర్ఎసెట్లో ఎస్వీయూ విద్యార్థిక ప్రథమస్థానం

తిరుపతి విద్య,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా పిహెచ్‌డి ప్రవేశాల కొరకు నిర్వహించిన ఏపీఆర్ సెట్ 2025 నందు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఎస్వీయూ విద్యార్థి ఎస్.నరేంద్ర ప్రథమ స్థానం సాధించారు. అనంతపురం జిల్లా ఉరవకొండ మండలంలో మూరుమూల ప్రాంతమైన వై రామాపురం గ్రామంకు చెందిన ఆయన ఎస్వీయూలో పీజీ విద్యను అభ్యసించారు.

## ప్రొఫెసర్ నరసింహకి సన్మానం



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** ఎస్.వి.యూ వైరాలజీ విభాగం అధ్యక్షులు ఆచార్య జి. నరసింహకి, న్యూ ఢిల్లీ లోని నేషనల్ ఎన్వీనార్ మెంటల్, సైన్స్ అకాడమీ పెలోసిఫ్ అవార్డు 2025 ప్రధానము చేయడంతో ఏపి స్టూడెంట్స్ జెఏసి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో ఎస్ వి యూనివర్సిటీ లోని ఆయన ఛాంబర్‌లో కలసి, శుభాకాంక్షలు తెలియచేసి, సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.వి.యూ జె.ఏసి అధ్యక్షులు నిఖిల్, ఉపాధ్యక్షులు ప్రకాష్, కార్యదర్శి మోలాలి భాషా, కార్యకర్తలు మణిరాజ్, సుజయ్, నాగార్జున,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షలు ఆచరించాలి: రేహాన్

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



మనల్ని సృష్టించిన దేవుడు ఆచరించాల్సిన విధి వినాధానాలను స్పష్టంగా దివ్యఖుర్ ఆన్‌లో పొందు పరచారని ఆచరించే విధానాలను మానవులకు మార్గదర్శకులుగా మహమ్మద్ ప్రవక్తను పుట్టించారని హాఫీజే ఖుర్‌ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్‌లో వందలాది మంది ముస్లింకు దివ్యఖుర్‌ఆన్ వాణిని వివరించారు, వరాలు దండుకునే మాసం రంజాన్ అన్నారు. ఈ మాసంలో ఉపవాసదీక్షలను ప్రార్థనలను అల్లాహ్ ఆదేశాల మేరకు ఆచరించి పొందాలన్నారు .కానీ మనం నేడు మన ఇష్టారాజ్యంగా ఆచరిస్తూ నష్టపోతున్నామన్నారు. దివ్యఖుర్ ఆన్‌లో మానవుడు ఆచరించాల్సిన ఐదుసూత్రాలను స్పష్టంగా వివరిస్తూ మొదటిది ఈమాన్. అల్లాహ్ ఒక్కడే ఆతనిచే పంపబడిన ప్రవక్త మహమ్మద్ రసూలుల్లా సొల్లె ఆలం అని నమ్మాలన్నారు. మిగిలిన నాలుగింటి గురించి ప్రస్తావించలేదని వివరించారు. అల్లాహ్ మెచ్చేరితిలో ప్రార్థనలు చేసిన ఉపవాసదీక్షలు పాటించి వరాలను కొల్లగొట్టుకోవాలన్నారు.

## ఘనంగా కహానియన్ కా కార్యవన్

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తిలోని నారాయణ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు 'కహానియన్ కాక్యారవన్' కార్యక్ర మాలను ఏర్పాటు చేసారు. ఈ అంశంకుసంబంధించి కథల పేరుతో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏజిఎం శ్రీనివాసులు, కోఆర్డినేటర్ చూడామణి, ఆర్ఐ కిరణ్, కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ మఫ్రీన్, టీచర్లు సింధూజ, మల్లిక, ప్రభావతి, ఆరుణ, వెంకటలక్ష్మి, చందన మమతులు పాల్గొని విద్యార్థులకు ప్రశంసలు అందించారు.

# తిరుపతి డివిజన్

## రేణిగుంట పంచాయతీలో పందుల బెడద!



**రేణిగుంట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** రేణిగుంట పంచాయతీలో ఎక్కడ చూసినా పందులు మందలు మందలుగా సంచరిస్తున్నాయి. సందుల్లో గొందుల్లో పందులు హంగామా సృష్టిస్తున్నాయి. కొంతమంది పందుల యజమానులను అడిగితే అవి తమకు చెందినవి కాదని అంటున్నారు. రేణిగుంటలో తిరుగుతున్న పందులు ఎక్కడ నుండి వస్తున్నాయో అర్థం కావడం లేదు. ఈ మధ్యకాలంలో పెద్ద సంఖ్యలో పందులు మృతి చెందుతు న్నాయి. పందులు ఎందుకు మృతి చెందుతున్నాయో తెలుసుకోవలసిన ఆవశ్యకత వెటర్నరీశాఖపై ఉంది. వాటి కళేబరాలు కుళ్ళి కంపు కొడుతున్నాయి. పందుల వల్ల ఏవైనా వ్యాధులు సంక్రమిస్తే వాటికి బాధ్యులు ఎవరని జనం ప్రశ్నిస్తున్నారు. జీతాలు పెండింగ్ పెండింగ్లో ఉన్న పంచాయతీ కార్మికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పందుల కళేబరాలను తొలగిస్తున్నారు. నిజంగా పంచాయతీ కార్మికులకు చేతులెత్తి మొక్కాలని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేణిగుంట పంచాయతీకి పందుల బెడద లేకుండా చేయాల్సిన ఆవశ్యకత ఉంది.



## యువకుడు ఆత్మహత్య!

**రేణిగుంట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** రేణిగుంట మండలం ఎల్లమండ్యం పంచాయతీ అడుసుపాలెం జగనన్న కాలనీలో సుమారు 30 సంవత్సరాల గుర్తుతెలియని యువకుడు ఉరివేసుకొని మృతి చెంది ఉండడాన్ని శుక్రవారం స్థానికులు గుర్తించారు. విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో రూరల్ సీఐ మంజునాథరెడ్డి ఆదేశాలతో గాజులమండ్యం పోలీసులు సంఘటనా స్థలం చేరుకున్నారు. మృతుడు జగనన్న కాలనీ లోని ప్లాట్ నెంబర్ 2423 నందు పూర్తిగా నిర్మాణం కానీ ఇంటి బెడ్ రూమ్‌లో భీముకు పాత చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉండడాన్ని గుర్తించారు. శరీరం బాగా కుళ్ళి దుర్గంధం వ్యాపించడంతో మరణించి రెండు మూడు రోజులు అయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. విఆర్ఓ రామ్మూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

## అభివృద్ధికి సహకరించండి.!

**చంద్రగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** పంచాయతీకి చెల్లించవలసిన పనులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఈఓ చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పన్నులకు సంబంధించిన వివరాలను వెళ్ళడించారు. షాపులకు సంబంధించిన ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 28 ఆఖరు తేదీగా గుర్తుంచుకొని లైసెన్స్ ఫీజులు చెల్లించాలని అన్నారు. అదేవిధంగా మార్చి 5 లోపు ఇంటి పన్నులు చెల్లించాలని కోరారు. ఆ మేరకు గడువు లోపు చెల్లించని పక్షంలో అపరాధ రుసుముతో చెల్లించాల్సి వుంటుందని అన్నారు.

## పెత్తందారుల చేతుల్లో ప్రభుత్వ భూములు



**బుచ్చినాయుడు కండ్రిగ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో గాజుల పెల్లూరు, కంచన పుత్తూరు, నీరుపాక్‌కోట పెద్ద పాలువేడు, ఆలత్తూరు, పుట్టేరి తదితర రెవెన్యూ గ్రామాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు పెత్తందారుల చేతిలో ఉన్నాయని ఈ భూములను పేదలకు ప్రభుత్వం పంచే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పోరాడుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సత్యవేడు నియోజకవర్గ సమితి కార్యదర్శి అంబాకం చిన్నిరాజ్ మండల కమిటీ సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పేదలకు చెందవలసిన భూములు, రాజకీయ బాధితుల పేరుతో మాజీ సైనికుల పేరుతో బినామీ పట్టాలని సృష్టించి ఆ భూములను లిటిగేషన్లు ఇరికించి కోర్టులో ఉన్నాయని రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. సీపీఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, కమిటీ సహాయ కార్యదర్శి చింతపూడి రమణయ్య, సభ్యులు చుక్కలింగం సుబ్రహ్మణ్యం, షణ్ముగం, కృష్ణయ్య పాల్గొన్నారు.

## పాఠశాలలను సీఎంవో అధికారులు తనిఖీలు



కేవీబీ పురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలంలోని పలు పాఠశాలలను తిరుపతి జిల్లా సమగ్ర శిక్షా సీఎంవో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సీఎంవో సురేష్ కేవీబీ పురంలో ని కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, ప్రైమరీ ఆదర్శ పాఠశాల, సదాశివపురం ఉన్నత పాఠశాల, బంగారమ్మ కండ్రిగ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అలాగే ఆదర్శ పాఠశాలల్లో వంద రోజుల యాక్షన్ ప్లాన్ గురించి తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సీఎంవో విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యాయుల చేత ఉందని కాబట్టి ఉపాధ్యాయులందరూ ప్రతి ఒక్క విద్యార్థిపై ఫోకస్ ఉంచాలని సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు టి.లక్ష్మిపతి, ఆర్.రవికుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్, కేజీబీవీ ప్రిన్సిపాల్, సీఆర్పీ సూపర్ పాల్గొన్నారు.

## కేవీబీపురం మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**కేవీబీ పురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కేవీబీ పురం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ, పలు అభివృద్ధిపనులకు భూమిపూజ ప్రారంభోత్స వాలకు సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం హాజరుకానున్నట్లు టీడీపీ నాయకులు తెలిపారు. శనివారం ఉదయం కేవీబీ పురం మండలంలోని రాయపేడు పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారన్నారని, పెరిందేశం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ, శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డు నుంచి పేరిందేశం దళితవాడకు సుమారు 20 లక్షలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

## మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

- జనసేన పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి పిలుపు




**తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉమ్మడి చిత్తూరు జిల్లా రెండు రోజుల పర్యటన సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్, అధికారులతో రివ్వు మీటింగులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని తిరుపతి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఆదివారం ఉదయం పది గంటలకు జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం కెవిఎస్ఆర్ కళ్యాణ మండపం నందు జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో రాజారెడ్డి నగర అధ్యక్షులు, బాబ్జి ఉపాధ్యక్షులు, దినేష్ జెన్ ఉమ్మడి జిల్లా ప్రచార కమిటీ సభ్యులు, సుమన్ బాబు ప్రధాన కార్యదర్శి, రాజేష్ ఆచారి, సుధాకర్ క్లస్టర్ ఇంచార్జ్, శ్రావణ్, సుజిత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తిరుచ్చిపై అమ్మవారు



**తిరుచానూరు,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సందర్భంగా బంగారు తిరుచ్చిపై ఆలయ మాడ వీధులలో విహరించి భక్తులకు అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ సూపరిడెంట్ ముని చంగల్ రాయులు, ఆర్జితం ఇన్స్పెక్టర్ చలపతి, కుమార్, ఏవీఎస్‌లో రాధాకృష్ణ మూర్తి, విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దయనీయస్థలో దామినేడు



**తిరుచానూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** దామినేడు అంటే గుర్తుకొచ్చేది ఇందిరమ్మ ఇల్లు,మరియు ఎన్టీఆర్ గృహాలు, ఈ రెండు కూడా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరియు టిడిపి ప్రభుత్వం మరియు వైకాపా ప్రభుత్వం హయాంలో నిరుపేదలకు గృహ కల్పన లక్ష్యంగా ప్రభుత్వాలు పేద ప్రజలకు అందించాయి. ప్రభుత్వాలు మారిన నిరుపేదల బతుకులు మాత్రం మారడం లేదు గతంలో మున్సిపాలిటీ పంచాయతీ సమన్వయ లోపంతో దామినేడు లో నివసించే ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు పంచా యతీలో కావలసినంత పనివారు లేక ఇబ్బంది పడుతున్నారు. తిరుపతి స్మార్ట్ సిటీ అయినప్పటికీ తిరుపతికి కూత వేటు దూరంలో ఉన్న దామినేడు మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. ప్రజలు ఇప్పటికైనా అధికారులు సత్వరంగా డ్రైనేజీ పనులను పునరుద్ధరించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి మణి మాట్లాడుతూ మాకు వచ్చిన ఫిర్యాదుల మేరకు హైవే అథారిటీస్ వాళ్ళతో సంప్రదించానన్నారు. వారికి లేక కూడా రాసాము వారి సత్వరం స్పందించి డ్రైనేజీ పునరుద్ధరించేందుకు కాలువలు నిర్మిస్తున్నారు. ప్రజలకు సత్వరంగానే డ్రైనేజీ ఇబ్బందిని తొలగిస్తాను.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తిరుపతి,పిబ్రవరి 27ప్రభాతవార్త:

రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలగుంట రోడ్డులో రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ

# నాయుడుపేటలో విషాదమైన...యువకుడి అదృశ్యం

- గత రెండు రోజులుగా కనిపించని, హుస్సేన్ శవమై లభ్యం
- పండూరు రైల్వే పట్టాలపై మృతదేహం గుర్తింపు - హుస్సేన్ మృతిపై పలు అనుమానాలు - కేసు నమోదు చేసిన పోలీసులు

నాయుడుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: పట్టణంలో గత రెండు రోజులుగా అదృశ్యమైన హుస్సేన్ అనే యువకుడు నేడు శవమై లభించడం తీవ్ర కలకలం రేపింది. ఈ నెల 24వ తేదీన హుస్సేన్ కిడ్నాప్‌కు గురైనట్లు ఇప్పటికే కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పండూరు రైల్వే పట్టాలపై ఒక మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అనుమానాస్పద స్థితిలో మృతదేహం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని హుస్సేన్‌దిగా గుర్తించారు. మృతదేహం తల వేరు చేసిన స్థితిలో ఉండటంతో ఇది హత్యా లేక ప్రమాదమా, అనే కోణంలో పోలీసులు విచారణ



జరుపుతున్నారు. అయితే, హుస్సేన్‌ను కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి హత్య చేశారని, అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు పట్టాలపై పడేశారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. గతంలో హుస్సేన్ ఎవరితోనైనా గొడవలు పడ్డారా? కిడ్నాప్ వెనుక ఎవరి హస్తం ఉందనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే ఇది హత్యా లేక ప్రమాదమా అనే విషయంపై స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు.

## చెరువు నీటిని వృధా చేయకండి : దేశం నేతలు



పెళ్లకూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: మండలంలోని చిల్లకూరు పంచాయతీకి చెందిన మన్నే ముత్తూరు చెరువు నీటి విషయంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెదేపా నాయకులు పాపాడి రాజారెడ్డి, సన్నారెడ్డి వేణు రెడ్డిల మధ్య వ్యవసాయ నీటి కోసం ఒకరిపై ఒకరు ఆరోపణలు విమర్శలు చేసుకుంటున్న విషయం విధితమే. దీనిలో భాగంగా శుక్రవారం తెలుగు దేశం నాయకులు పాపాడి రాజారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిపై అనేక ఆరోపణలు చేశారు. కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఇప్పుడు కూడా వైసీపీ ప్రభుత్వమే అధికారంలో ఉన్నట్లు వ్యవహరిస్తున్నాడని దాడులు, దౌర్జన్యాలు, సమస్యలు సృష్టించి తమ ఉనికిని కాపాడుకోవడం కోసం జగన్ దృష్టిలో పడాలని చూస్తున్నాడన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఆరు మండలాలు రెండు మున్సిపాలిటీలు ఉంటే ఒక్క చిల్లకూరు పంచాయతీలోనే ఎప్పుడు ఏదో ఒక సమస్యను సృష్టించి పబ్బం గడపడం ఆయనకు అలవాటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్, స్వర్ణము ఖి నది ఆనకట్ట మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు, పాపాడి రాజగోపాల్‌రెడ్డి, దువ్వూరు రాకేష్ రెడ్డి, సన్నారెడ్డి వేణురెడ్డి, దొమ్మరాజు సత్యం రాజు, పాపాడి వెంకట కృష్ణారెడ్డి, కోట రమేష్ యాదవ్, రాపూరు పరశురాం, మేకపిల్ల రవి, మెరుం చంద్ర, సన్నాడి చిట్టి రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై ఆరోపణలు అమానుషం!



పెళ్లకూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : సూళ్లూరుపేట నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా ప్రచార మాధ్యమాలు పత్రికల్లో ఎమ్మెల్యే విజయశ్రీ పై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చిల్లకూరు గ్రామంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో స్వర్ణము ఖి నది ఆయకట్టు మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు మాట్లాడుతూ మా ఎమ్మెల్యే వృత్తిరిత్యా వైద్యురాలుగా ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తన తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం ప్రోత్సాహంతో రాజకీయాలలోకి వచ్చి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటే అది చూసి ఓర్వలేని కొంతమంది పనిలేని నాయకులు ఆమెపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఇది ఏ మాత్రం హర్షించదగిన పరిణామం కాదన్నారు. అనంతరం మండల తెదేపా అధ్యక్షులు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఏ తెలుగుదేశం పార్టీ నాయకుడు కార్యకర్త బయటికి రావడానికే భయపడుతున్న తరుణంలో నేనున్నానంటూ వారికి ధైర్యం నింపి అండగా ఉంటూ పార్టీకి వెన్నుదన్నుగా నిలబడి పార్టీ అభివృద్ధి కృషి చేసిన నాయకుడు నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.

## టిటిడి ఆధీనంలోకి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం



నాయుడుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: నాయుడుపేట మండలం, తిమ్మాజికండ్రిగ గ్రామంలోని శ్రీఅభయ అనుగ్రహ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయాన్ని టిటిడిలోకి విలీనం చేసుకునే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కె.నరసింగా రావు, గ్రామస్థులు ఆలయానికి సంబంధించిన రికార్డులను టీటీడీ అధికారులకు అందించారు. తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయ సముదాయంలో ఈ ఆలయాన్ని చేర్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి సూపరింటెండెంట్లు జ్ఞానప్రకాష్, మునికుమార్, రాజేష్, ఆలయ అధికారులు మహేష్, రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గద్దలమిట్టలో సివిల్ రైట్స్ డే



వాకాడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: మండలం యారగాట్టి పల్లి పంచాయతీ పరిధిలోని గద్దలమిట్ట గ్రామంలోని గిరిజన కాలనీలో శుక్రవారం మండల తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో సివిల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి గిరిజనులకు వివరించారు. పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్ఎస్ డిటి నరేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన వృద్ధులకు భోజనం పంపిణీ



తడ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : శ్రీకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తడ మండలం అనుపగుంట గిరిజన కాలనీ వృద్ధులకు నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్లు వాటర్ బాటిల్ అందజేశారు. దాతలు కుంచేపల్లి గ్రామం చెందిన కామిరెడ్డి జనార్దన్ రెడ్డి కామిరెడ్డి రూప దంపతుల కుమార్తె జశ్విత పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు దాతలు సహాయ సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా తెలిపారు కార్యక్రమంలో శ్రీకృష్ణ ఫౌండేషన్ లక్షీ ్మనారాయణ పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్‌లు ప్రారంభం



తొట్టంబేడు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషిత శుక్రవారం తొట్టంబేడు మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రీన్ ప్యానెల్, ప్రభుత్వం, గ్రామస్తుల సహకారంతో ఈ ఆర్ఓ వాటర్ ప్లాంట్లు నిర్మించబడ్డాయి. శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టను చేపట్టారు. గడిచిన గత నాలుగు ఐదు రోజులుగా సాంబయ్యపాలెంలో మంచినీటి సరఫరా ఆగిపోవడం తమ దృష్టికి రావడంతో ఎంపీడీవో సురేంద్రనాథ్‌తో సమస్యను పరిష్కరించి వెంటనే ఇక్కడ ఆర్వో ప్లాంట్ ప్రారంభించి సాంబయ్యపాలెం గ్రామస్తులకు మంచి నీటి దహార్తి కి ఇబ్బంది లేకుండా చేశామన్నారు. ఈ కార్యక్రమం తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజునాయుడు ఆధ్వర్యంలో జరిగింది. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్వో ప్లాంట్స్ వలన చాలా లాభాలు ఉన్నాయని, ఇది ప్రజలకు స్వచ్ఛమైన నీరును అందిస్తుందని, నీటి సంబంధిత వ్యాధులు రాకుండా తగ్గుముఖం పడతాయని,ఆరోగ్యాన్ని మెరుగుపరిచి పర్యావరణాన్ని పరిరక్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, సీనియర్ నాయకుడు డి. రామానాయుడు , కాసరం భాస్కర్ నాయుడు, వెంకటాచలం, కొర్రపాటి వాసునాయుడు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, దుత్తులూరి కుమారి, యూనిట్‌ఇంచార్జి లెక్కల మురళి నాయిడు, గుమ్మిడిగుంట శంకరనాయుడు, బూత్ ఇంచార్జి శంకర్ నాయుడు, రామచంద్ర నాయుడు, బాలకృష్ణ, గురప్ప సర్పంచ్ మాధవి, మార్కెటింగ్ డైరెక్టర్ డి. చలపతి, చంద్ర, బాలరాజు, తాటిపర్తి సుబ్రమణ్యం, గంధం శ్రీను పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు వెరిఫికేషన్‌లో పారదర్శకత తప్పనిసరి

**-ఆర్.డి.ఓకు ఎంపిపి మాధవరెడ్డి వినతి**



తిరుపతిరూరల్, ఫిబ్రవరి27 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండల పరిధిలో కొనసాగుతున్న ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో చట్టబద్ధ విధానాల్లో నిర్వహించాలని డిమాండ్ చేస్తూ తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు ఆర్.డి.ఓ.రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఓటరు జాబితా సిద్ధీకరణ, సవరణ, ధృవీకరణ కార్యక్రమాలు నిష్పాక్షికంగా సాగాలని ఆయన స్పష్టం చేశారు. భారత రాజ్యాంగ సూత్రాలు, ఎన్నికల చట్టాలు ఎలక్షన్ కమీష ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ప్రతి దశను పారదర్శకంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఓటరు జాబితా విశ్వసనీయత కేవలం పరిపాలనా అంశం మాత్రమే కాక, ప్రజాస్వామ్య నైతికతకు సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న వెరిఫికేషన్ కార్యక్రమాలు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీ ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తే ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని సూచించారు. ఈ వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో వెంకటపతినగర్ సర్పంచ్ సుబ్రమణ్యంయాదవ్ (చిన్ని), పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన



సత్యవేడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: సాంకేతిక లోపాలు, నిర్లక్ష్యం వల్లే అధికంగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని తిరుపతి జిల్లా సత్యవేడు అగ్ని మాపక స్టేషన్ ప్రధాన అధికారి రాజయ్య తెలిపారు. శుక్రవారం దాసు డిగ్రీ కళాశాలలో అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సుతో పాటు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాద స్టేషనరీ రాజయ్య మాట్లాడుతూ ముఖ్యంగా షార్ట్ సర్క్యూట్‌లు, నిప్పుతో పడేసిన సిగరెట్లు, గ్యాస్ లీకేజీలు వంటివి అగ్నిప్రమాదాలు సంభవించడానికి కారణమన్నారు. అగ్ని ప్రమాదాలను దీటుగా ఎదుర్కోవాలంటే అగ్నిమాపక నిరోధక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పరందాం, అధ్యాపకులు భాస్కర్, పళణి, ఈశ్వరన్, ఆయులు, భారతి, ఆపర్ణ, భానుప్రియ, సూర్య, ప్రియాంక, శ్రీనిత్య, తేజ, అగ్నిమాపక సిబ్బంది మోహన్, జయకుమార్, కృష్ణయ్య, మునిప్రతాప్, నరేంద్ర, శ్రీనివాసులు, అమర్‌నాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ సూరేపల్లె నంద కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



కాణిపాకం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తులు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు ఐరాల మండలం, కోళ్ళపల్లెకు చెందిన పాకాల దిషిత, మోనీష్‌రెడ్డి అనే భక్తులు శాశ్వత నిత్యాన్నదాన పథకంకు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ రవి, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## స్విమ్స్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో అతిధి ఉపన్యాసం



తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం శ్రీ పద్మావతి ఆడిటోరియం, ఓపిడి బ్లాక్ నందు అతిథి ఉపన్యాసం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. సీనియర్ గ్రేడ్, మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. అల్లాడి మోహన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అతిథిగా వర్జీనియా, అమెరికా నుండి డా. మధుకర్ కలోజీ, శ్రీవారి వైద్య సేవలో భాగంగా స్విమ్స్‌కు రావడం, వారి యొక్క అనుభవాలను మనతో పంచుకోవడం సంతోషదాయకమని తెలియజేశారు. వర్జీనియా, అమెరికా నుండి డా. మధుకర్ కలోజీ క్లినికల్ కన్స్‌క్యూన్సెస్ అఫ్ ఇన్సమనియా, స్లీప్ డెప్రైవేషన్, తదితర స్లీప్ ప్రాబ్లమ్స్ ఇన్ పేషెంట్స్ విత్ పల్మనరీ డిసర్డర్స్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ, నిద్రలేమి, నిద్ర లేకపోవడం శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన దుష్ప్రభావాలు చూపుతాయనన్నారు. ఈ సందర్భంగా స్విమ్స్ మెడిసిన్ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. అల్లాడి మోహన్ అతిథిగా విచ్చేసిన డా. మధుకర్ కలోజిని శాలువతో సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడిసిన్ ప్రొఫెసర్ డా. బాబు, డా. భార్గవ్ మెడిసిన్ విభాగపు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలనియంత్రణకు కృషి : రూరల్ సిఐ



తిరుపతి,ఫిబ్రవరి 27ప్రభాతవార్త: తిరుపతి రూరల్ పరిధిలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, గంజాయి, మత్తు పదార్థాలు నిర్మూలనకు చర్యలు తీసుకుంటానని తిరుపతి రూరల్ సీఐ మద్దయ్యచారి తెలిపారు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఎంఆర్‌పల్లిలో శుక్రవారం ఆయన సిఐగా బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడును, అదనపు ఎస్పీలను మర్యాదనపూర్వరంగా కలిశారు.

## మార్చి 3న కుమారధార ముక్కోటి

తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో మార్చినెలలో పలు విశేషకార్యక్రమాలు జరగనున్నాయి. మార్చి 3న కుమారధార తీర్థ ముక్కోటి. చంద్ర గ్రహణం కారణంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు శ్రీవారి ఆలయం మూసివేస్తారు. మార్చి 15న వైష్ణవ ఏకాదశి, 19న శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం, 27న శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 28న శ్రీరామ పట్టాభిషేక ఆస్థానం. 30న తిరుమల శ్రీవారి వసంతోత్సవాలు ప్రారంభమవుతాయి.

## పరశురామేశ్వరుని సేవలో టివి నటుడు



ఏర్పేడు,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో టివి నటుడు రాకేష్ ఆతని కుటుంబసభ్యులు పాల్గొని పూజలు జరిపించుకున్నారు.వారికి ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి, వేదపండితులు పవన్‌కుమార్ శర్మలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## శివయ్య సేవలో పనబాక లక్ష్మీ



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శుక్రవారం టిటిడి బోర్డు సభ్యురాలు,మాజీ కేంద్ర మంత్రి తిరుపతిజి ల్లా తెలుగుదేశం అధ్యక్షురాలు పాల్గొన్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో ఎపిఆర్ఓ శ్రీనివాసులు,ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టిలు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న ఆమెకు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలను అందించారు.ఏర్పాట్లును టెంపుల్ఇ న్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఆర్డీవో దేవేందర్‌రెడ్డి కలిసిన బిజెపి నాయకులు



సూళ్లూరుపేట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: నూతన ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టి దేవేందర్ రెడ్డి శుక్రవారం సూళ్లూరుపేట భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. సూళ్లూరుపేట అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు యాద్దల నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బెజవాడ విజయమ్మ సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు అత్తిరాల కిరణ్ కుమార్ గౌడ్ నూతలపాటి శ్రీనివాసులు, మురళి, తుర్లపాటి శ్రీనివాసులు, వాసు, కుమార్ గౌడ్ శరవణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎపి ఎడ్‌సెట్-2026 దరఖాస్తుల గడువు పెంపు

**- కన్వీనర్ శ్రీనివాస్‌కుమార్**

కుప్పం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఆం ధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి అధ్ వ్యర్యంలో నిర్వహించే ఎపి ఎడ్‌సెట్ –2026కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు గాను మార్చి నెల 19వతేది వరకు గడువు పొడిగించినట్లు ఎడ్‌సెట్ కన్వీనర్, ద్రవిడ వర్సిటీ విద్యాశాఖ ప్రొఫెసర్ శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. అపరాధరుసుంతో ఏప్రిల్ 4వతేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మే 4న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. వివరాలకు హెచ్‌టిటిపిఎస్:// సెట్స్. ఎపిఎస్‌సిహెచ్‌ఇ.ఒఆర్‌జి.ఎపి.జిఒవి.ఇన్:/ వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చున్నారు.

## కలెక్టర్‌ని కలిసిన ఇన్చార్జి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి



తిరుపతి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న దేవేందర్ రెడ్డికి సూళ్లూరుపేట ఆర్డీవోగా అదనపు బాధ్యతలను వహించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన శుక్రవారం సూళ్లూరుపేటలో తన బాధ్యతలు చేపట్టారు. అనంతరం శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను దేవేందర్‌రెడ్డి శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. దేవేందర్ రెడ్డి మరిన్ని బాధ్యతలు చేపట్టి జిల్లా అభివృద్ధిలో శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దేవేందర్‌రెడ్డిని ఆదేశించి సూచనలు అందజేశారు.

## సీఐగా చిన్న గోవిందు బాధ్యతల స్వీకారం



పాకాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: పాకాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా టి. చిన్న గోవిందు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన తిరుపతి రూరల్ మండలం ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై పాకాలకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ చిన్న గోవిందు మాట్లాడుతూ పాకాల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాకాలలో సీఐగా పనిచేసిన సుదర్శన ప్రసాద్ తిరుపతి డీసీఆర్‌బీకి బదిలీపై వెళ్లినట్లు సమాచారం.

## ఆధ్యాత్మికతోనే సమ సమాజం సాధ్యం: ఎస్‌సివి



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: నేడు సమాజం దారి తప్పుతుందని దానిని సన్మార్గంలో నడుపుటకు మఠాధిపతులు సాధువులు, పీఠాధిపతుల అవసరం ఎంతైనా ఉందని మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు అన్నారు.శనివారం ఆయన మర్యాద పూర్వకంగా శ్రీ శుక బ్రహ్మాశ్రమ పీఠాధిపతిని కలసి సత్కరించారు. స్వామితో మాట్లాడుతూ నేడు సమాజం దారితప్పుతుందన్నారు. యువత ప్రవర్తన రోజు రోజుకు శృతి మించుతుందన్నారు. అంతేకాక మోసాలు, ద్రోహాలు పెచ్చుపెరిగిపోతున్నా యన్నారు. ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ ఏప్రిల్‌లో ఆశ్రమ వార్షికోత్స వాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆధ్యాత్మిక చింతన కల్గిన ఎస్‌సివి నాయుడు ప్రధాన పాత్ర పోషించాలని పీఠాధిపతి కోరినట్లు సమాచారం.

## మూత పడుతున్న సీడ్స్ కార్పొరేషన్లు!

**-వీధిన పడుతున్న హమాలీలు -వ్యవసాయశాఖ మంత్రి మొర**



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఎపిసీడ్స్ కార్పొరేషన్లు మూతపడే స్థితికి రావటంతో అక్కడ పని చేస్తున్న హమాలీలు రోడ్డున పడే పరిస్థితి చోటు చేసుకుందని యూనియన్ నాయకులు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు కింజరపు అచ్చం నాయుడును కలసి తమ బాధలను వివరించారు. కార్పొరేషన్‌కు సంబంధించిన విజయవాడ, శ్రీకాళహస్తి హమాలీలు,ముఠా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖ మంత్రి అచ్చెమ నాయుడుకు వివరించారు. ఈ మేరకు ట్రేడ్‌యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేవీ.నరసింహామూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.నాగేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి దొడ్డ గౌరీ హమాలీ నాయకులు మునెయ్య,నంద్యాల గంగాధర్ లు కలసి విజయవాడలోని మంత్రి నివాసంలో కలసి తమ సమస్యలను మొరబెట్టుకున్నారు. గత పది సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్,లో ప్రధాన కేంద్రం విజయవాడ, శ్రీకాళహస్తిలతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న అన్ని బ్రాంచులు పూర్తిగా మూతపడిపోతున్నాయని ఈ పరిస్థితులల్లో వేలాదిగా ఉన్న హమాలీ,ముఠాకార్మికుల జీవనోపాధినిదృష్టిలో పెట్టుకొని విత్తన ప్రాసెసింగ్ యూనిట్లను వెంటనే తెరవాలని ఎపి సీడ్స్ కార్పొరేషన్‌కి సంబంధించిన అన్ని బ్రాంచుల్లో పని విధానాన్ని మెరుగుపరచాలని మంత్రిని అభ్యర్థించారు. కార్మికుల బాధలను విన్న మంత్రి పూర్తి సమాచారాన్ని తీసుకొని మెరుగుపరచి కార్మికుల ఉద్యోగ భద్రతకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

## తెప్పపై శ్రీకృష్ణస్వామి అభయం



తిరుమల,పిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి: సాలకట్ల తెప్పోత్స వాల్లో రెండవరోజు శుక్రవారం రాత్రి రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి పుష్కరిణిలో తెప్పలపై విహరించారు. పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. భక్తులు గోవిందనామస్మరణలు చేయగా దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో పవిత్రమైన తీర్థంలో కదిలింది.

## ప్రమాదవశాత్తు రైలు కిందపడి యువతి మృతి!

రేణిగుంట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: రేణిగుంట జి ఆర్ పి స్టేషన్ పరిధిలో పూడి వద్ద గుర్తుతెలియని మహిళ ప్రమాదవశాత్తు గురువారం రాత్రి ఎక్స్‌ప్రెస్ రైలు నుండి పడి గాయపడి ఆసుపత్రితో చికిత్స పొందుతూ చెందిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. రైల్వే పోలీసుల కథనం మేరకు తిరుపతి పాండిచ్చేరి ఎక్స్‌ప్రెస్ రైలు జనరల్ బోగీలో ప్రయాణిస్తున్న సుమారు 40 సంవత్సరాల మహిళ ప్రమాదవశాత్తు రైలు నుండి పడి తీవ్ర గా గాయపడింది. ఎర్రని రంగు లెగ్గిన్, గోధుమ రంగు టాప్ ధరించి ఉంది. గాయపడిన మహిళను రైల్వే పోలీసులు రుయా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. మృతి చెందిన మహిళ ఆచూకీ తెలిసినవారు రైల్వే హెడ్ కానిస్టేబుల్ మొబైల్ నెంబర్ 9542166850 సమాచారం ఇవ్వాలని రైల్వే పోలీసులు తెలిపారు.